క్లుప్తంగా

సిక్స్ కొట్టిన ఎమ్మెల్యే



రామారెడ్డి: పల్లె ప్రగతిలో భాగంగా గురువారం రామారెడ్డిలో పర్యటించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ క్రీడాకారుల్లో ఉత్సాహం నింపేందుకు జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో బ్యాట్ పట్టి సిక్స్ కొట్టారు. క్రీడాకారులతో సమానంగా బ్యాటింగ్ చేస్తూ పరుగులు రాబట్టారు.

ఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి



కామారెడ్డి అర్బన్: రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని కోరుతూ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌కు గురువారం స్థానిక డెయిరీ టెక్నాలజీ కళాశాలలో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులు వినతి పత్రం అందజేశారు. 14 ఏళ్లుగా పని చేస్తున్నట్లు వారు వెల్లడించారు. ఒప్పంద అధ్యాపకుల సంఘం నాయకులు రవీందర్‌రెడ్డి, మాధవి, చందన, శైలజ, శ్రీనివాస్, సురేందర్ తదితరులు విప్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

వచ్చే నెల నుంచి ప్రొటీన్లతో కూడిన బియ్యం పంపిణీ



గాంధారి: రేషన్ షాపుల ద్వారా పేదలకు వచ్చే నెల నుంచి ప్రొటీన్లతో కూడిన బియ్యం పరఫరా చేయనున్నట్లు తహసీల్దార్ గోవర్ధన్ రేషన్ డీలర్లకు సూచించారు. గురువారం మండలంలోని రేషన్ డీలర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ బియ్యం పక్కదారి పట్టకుండా పేదలకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అక్రమాలకు పాల్పడే డీలర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేత



దోమకొండ: మండల కేంద్రంలోని గడికోట ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం 240 మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించినట్లు ట్రస్టు సీనియర్ మేనేజర్ బాబ్జి తెలిపారు. అనంతరం టెన్త్ ఫలితాల్లో మండలంలో అత్యధిక మార్కులు సాధించిన పేద కుటుంబానికి ఐదుగురికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో గడికోట వారసులు కామినేని అనిల్‌కుమార్, జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, ఎంపీపీ కానుగంటి శారద, సింగిల్‌విండో చైర్మన్ పన్యాల నాగరాజ్‌రెడ్డి, ఉప సర్పంచ్ గజవాడ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలి



పిట్లం(జుక్కల్): బీసీ కుల వృత్తిదారులకు ప్రభుత్వం ఇవ్వనున్న రూ. లక్ష సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కుమ్మరి యాదగిరి పేర్కొన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కులవృత్తిదారుల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ సహాన్ని అందించడం అభినందనీయం అన్నారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియామకం



మాచారెడ్డి: మాచారెడ్డి, పాల్వంచ ఉమ్మడి మండలాల కాంగ్రెస్ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పాల్వంచకు చెందిన గందం మల్లేశ్‌ను నియమించారు. ఈ మేరకు మాజీ మంత్రి షబ్బీర్ అలీ మల్లేశ్‌కు గురువారం నియామక పత్రం అందజేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గనేశ్‌నాయక్, నాయకులు లక్ష్మారెడ్డి, నౌసీలాల్, రాంచంద్రం పాల్గొన్నారు.

సేవకు సలాం!

- పారిశుధ్య కార్మికులను సన్మానించిన ప్రజాప్రతినిధులు, అధికారులు
- గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ
- ఘనంగా పల్లె ప్రగతి వారోత్సవాలు



గాంధారిలో సన్మానం పొందిన పంచాయతీ పారిశుధ్య కార్మికులు

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా వ్యాప్తంగా పల్లె ప్రగతి వారోత్సవాలు గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీల్లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులు చేసిన సేవలకు గుర్తింపుగా ప్రజాప్రతినిధులు, అధికారులు వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి సంబరాలు నిర్వహించారు.

–సాక్షి, నెట్‌వర్క్



సాతెల్లి గ్రామంలో..



నందివాడ గ్రామంలో..



పల్లె ప్రగతి ఉత్సవాల్లో పాల్గొన్న తిమ్మోజివాడి గ్రామస్తులు



బోర్లంలో జాతీయ జెండాను ఎరుగురవేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



బంజారతండాలో కార్మికులను సన్మానిస్తున్న ఎంపీపీ



బీబీపేటలో..



దోమకొండలో..



పిట్లం గ్రామ పంచాయతీలో..



ఇబ్రహీంపేట్‌లో..



లింగంపేటలో..



పాల్వంచ మండలం ఫరీదుపేటలో..



నర్సన్నపల్లిలో..



వాజిద్‌నగర్‌లో ర్యాలీలో పాల్గొన్న ఎంపీపీ అశోక్

పాఠశాల అదనపు గదుల నిర్మాణ పనులు ప్రారంభం

కామారెడ్డి రూరల్: మన ఊరు మన బడిలో భాగంగా మండలంలోని చిన్నమల్లారెడ్డి ప్రాథమిక పాఠశాలలో రూ. 55.42 లక్షలతో చేపట్టనున్న మూడు అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు గురువారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఉరుదొండ నరేష్, సర్పంచ్ రత్నాబాయి ఆనంద్ రావు, ఎంపీటీసీలు భీమయ్యల రాజు నీలమ్మ, కమ్మరి అనంతలక్ష్మి శ్రీనివాస్, మండల కో ఆప్షన్ సభ్యుడు ఫజిల్, ఎస్ఎంసీ చైర్మన్ వడ్ల నర్సింలు, ఏఈ ఆదిత్య రెడ్డి, హెచ్ఎం లక్ష్మీ, ఉపాధ్యాయులు శైలజ, శ్రీలత, సరోజ, కవిత, ప్రమోద్‌రాజ్, మాజీ సర్పంచ్ రామా గౌడ్, మాజీ ఎంపీటీసీ గంగాధర్ రావు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పూసల శ్రీనివాస్, ఆసం శ్రీనివాస్, పంపరి రమేష్, విఠల్‌రావు, రాజాగౌడ్, ముదాం గోపాల్, పోచయ్య, అనిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న ఎంపీపీ ఆంజనేయులు

ధాన్యం డబ్బుల కోసం రైతుల ఆందోళన



నాగిరెడ్డిపేటలో రాస్తారోకో చేస్తున్న రైతులు

నాగిరెడ్డిపేట: కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యానికి డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ రైతులు గురువారం నాగిరెడ్డిపేటలో ఆందోళన చేపట్టారు. ప్రధాన రహదారిపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎస్సై ఆంజనేయులు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఆందోళన విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపేట ఎంపీపీ రాజ్‌దాస్, కాంగ్రెస్ నాయకులు దుర్గేష్, గోప్యానాయక్, లక్ష్మణ్, రాకేష్, సాయిలు పాల్గొన్నారు.

నీట్‌లో 1300 ర్యాంకు



మురికి ధృతి

కామారెడ్డి అర్బన్: నీట్ ఫలితాల్లో కామారెడ్డి పట్టణానికి చెందిన మురికి ధృతి ఆల్ ఇండియాలో 1300 ర్యాంకు సాధించింది. 720 మార్కులకు గాను 684 మార్కులు వచ్చినట్లు తల్లిదండ్రులు డాక్టర్ మురికి శ్రీనివాస్, అనురాధ తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

కామారెడ్డి టౌన్: భిక్కనూరులోని తెయూ సౌత్ క్యాంపస్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌కు భారతీయ విద్యార్థి మోర్చా ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అదనపు భవనాలను నిర్మించాలని, క్యాంపస్ దారిలో లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. బీవీఎం రాష్ట్ర కార్యదర్శి విఠల్, జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల బుల్లెట్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

గ్రామ దేవతలకు బోనాలు



కామారెడ్డి రూరల్: కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని సరంపల్లి గ్రామాభివృద్ధి కమిటీ, వార్డు కౌన్సిలర్ ఆకుల రూప ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు బోనాలు తీశారు. ఈ సందర్భంగా 6వ వార్డు కౌన్సిలర్ ఆకుల రూప రవికుమార్, సొసైటీ డైరెక్టర్ బక్కన్న గారి రాజు, గంగాధర్ మాట్లాడుతూ ప్రతి ఏటా మృగశిర మాసంలో బోనాలు తీస్తామన్నారు.

ఊరడమ్మకు పూజలు

భిక్కనూరు: మండల కేంద్రంలోని ఊరడమ్మ ఆలయంలో సర్పంచ్ తునికి వేణు ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని వీధుల్లో ఊరేగించారు.

తాగునీటి ఇబ్బందులు తీర్చండి



భిక్కనూరు: మండలంలోని జంగంపల్లి గ్రామంలో నెలకొన్న తాగునీటి ఇబ్బందులు తీర్చాలని ఆ గ్రామానికి చెందిన పలువురు ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌కు విన్నవించారు. దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఆయనకు సమస్యలను ఏకరువు పెట్టారు. పంచాయతీ పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదని ఫిర్యాదు చేశారు. సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే జాజాల సురేందర్

రామారెడ్డి: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధితో పాటు ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే జాజాల సురేందర్ పేర్కొన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన పల్లె ప్రగతిలో భాగంగా గురువారం ఆయన రామారెడ్డిలో పర్యటించారు. అనంతరం రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలుగేళ్లలో రామారెడ్డిలో రూ. 8 కోట్లతో సీసీ రోడ్లు, రైతు వేదిక, రూ. 1.20 కోట్లతో బాలికల పాఠశాల నూతన భవనం నిర్మించినట్లు తెలిపారు. రామారెడ్డి సర్పంచ్ సంజీవ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే చేసిన కృషి మరచిపోలేమని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో సాయన్న, ఎంపీపీ దశరథ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రవీందర్‌రావు, ఉప సర్పంచ్ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు నారాయణరెడ్డి, డైరెక్టర్ రాజేందర్, పశుపతి, రాజేశ్వరరావు, గంజిసతీష్‌గుప్తా, పడిగెల శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్

ఎండ తీవ్రత.. పలువురికి వడదెబ్బ



ఎల్లారెడ్డి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పలు గ్రామాలకు చెందిన బాధితులు

- చికిత్స నిమిత్తం ఆస్పత్రుల్లో చేరిన పలువురు బాధితులు

ఎల్లారెడ్డిరూరల్: కొద్ది రోజులుగా వీస్తున్న వడగాల్పులతో పాటు, ఎండ తీవ్రత కారణంగా పలువురు వడదెబ్బ సోకి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. చికిత్స నిమిత్తం ఆస్పత్రుల్లో చేరుతున్నారు. రోజు రోజుకూ బాధితుల సంఖ్య పెరుగుతుండటంతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులు కిటకిటలాడుతున్నాయి. ఎండవేడిమికి తట్టుకోలేక బయట దొరికే వాటర్ ప్యాకెట్లు, వివిధ రకాల జ్యూస్‌లు తాగడం వల్ల కొందరు వాంతులు, విరేచనాలతో ఆస్పత్రిలో చేరినట్లు డాక్టర్లు వెల్లడించారు. బంధువుల ఇంటిలో జరిగిన ఫంక్షన్‌కు వెళ్లి రాగానే విరేచనాలతో పూర్తిగా నీరసించి చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేరినట్లు కళ్యాణి గ్రామానికి చెందిన బాలమణి వెల్లడించారు. పనులకు వెళ్లిన సమయంలో ఎండవేడిమికి వాంతులు, విరేచనాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వచ్చినట్లు నాగిరెడ్డిపేట మండలం బొల్లారం తండాకు చెందిన భూలిబాయి తెలిపారు. మందుల కొరత లేకుండా చూడాలని కోరారు.

ఎండలో ఎక్కువగా తిరగొద్దు

ఎండ తీవ్రత ఉన్న కారణంగా ఎవరూ బయట తిరగరాదు. బయటకు వెళ్లాల్సి వస్తే తలకు రుమాలు లేదా టోపీ ధరించాలి. బయట విక్రయించే ప్యాకెట్లలో ఉన్న నీటిని తాగకూడదు.

–రవీంద్రమోహన్,
ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్, ఎల్లారెడ్డి

పంచాయతీల అభివృద్ధికి చర్యలు


సదాశివనగర్: సదాశివనగర్‌లో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి గురువారం ఎంపీపీ గైని అనసూయ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాదారి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కో ఆప్షన్‌మెంబర్ మోహినొద్దీన్, మండల రైతుబంధు అధ్యక్షుడు భూంరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ వంకాయల రవి, ఎంపీటీసీ బీరయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, మండల కో ఆప్షన్ మెంబర్ అల్తాఫ్, వీడీసీ చైర్మన్ కుమ్మరి రాజు, బంజ శివకుమార్, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



సదాశివనగర్‌లో జీపీ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎంపీపీ అనసూయ


సర్వర్.. ఎర్రర్

- రూ. లక్ష సాయం కోసం సమీపిస్తున్న దరఖాస్తు గడువు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న కులవృత్తిదారులు



సర్వర్ ఎర్రర్ అని చూపుతున్న బాన్సువాడ తహసీల్దార్ కార్యాలయంలోని కంప్యూటర్

బాన్సువాడ/కామారెడ్డి రూరల్ : కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. దరఖాస్తు చేసుకునేందుకు 20న గడువు ముగియనుంది. అయితే దరఖాస్తుదారులు కుల, ఆదాయం సర్టిఫికెట్లను జత చేయాల్సి ఉన్నందున వాటి కోసం మీ సేవ కేంద్రాల్లో అప్లై చేశారు. దీనికి తోడు రెండు మూడు రోజులుగా సర్వర్ ఎర్రర్ అని వస్తుండటంతో కులవృత్తిదారుల్లో ఆందోళన మొదలైంది. ఒకవైపు సర్టిఫికెట్లు అందక మరో వైపు ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకునేందుకు మీ సేవ కేంద్రాలకు వెళ్తే సర్వర్‌లో ఎర్రర్ వస్తోందని పలువురు పేర్కొంటున్నారు. బాన్సువాడలోనే ఇప్పటి వరకు 2,536 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. ఇలాగైతే పలువురి అర్హులకు ఆర్థిక సహాయం అందే పరిస్థితి కన్పించడం లేదు. ఇదిలా ఉండగా తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది కుల, ఆదాయ సర్టిఫికెట్లు ఇవ్వకుండా పెండింగ్‌లో ఉంచుతున్నారని గురువారం పలువురు కామారెడ్డి తహసీల్దార్ కార్యాలయంలో ఆందోళన చేపట్టారు. పైరవీకారులకే పనులు జరుగుతున్నాయని ఆరోపించారు. కామారెడ్డి తహసీల్దార్ కార్యాలయంలో ఇప్పటి వరకు 4,500 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.



సర్టిఫికెట్ల కోసం కామారెడ్డి తహసీల్దార్ కార్యాలయంలో ఆందోళన చేస్తున్న దరఖాస్తుదారులు

సంక్షిప్తం

చెక్ డ్యామ్ నిర్మాణానికి భూమిపూజ

భిక్కనూరు: మండలంలోని లక్ష్మీదేవునిపల్లి గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెక్ డ్యాం నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. సర్పంచ్ సుమలత, ఉప సర్పంచ్ పరమేశ్వర్ రెడ్డి, కార్యదర్శి సుమలత, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి భూపతి పాల్గొన్నారు.

యాదవ సంఘ భవనానికి..

లింగంపేట: మండలంలోని శెట్పల్లిలో యాదవ సంఘ భవన నిర్మాణానికి సర్పంచ్ పద్మ భూమి పూజ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అట్టెం శ్రీనివాస్, ఎంపీటీసీ రూప్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

కాలువ మరమ్మతు పనుల పరిశీలన

నాగిరెడ్డిపేట: మండంలంలోని పోచారం ప్రధాన కాలువలో జరుగుతున్న సైడ్‌వాల్స్ మరమ్మత్తు పనులను ఇరిగేషన్ డీఈఈ వెంకటేశ్వర్లు పరిశీలించారు. పనులు వేగవంతంగా చేపట్టాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. పోచారం ప్రాజెక్టులో నీటినిల్వ, సామర్థ్యం వివరాలను ఇంటర్న్‌షిప్‌లో భాగంగా పాలిటెక్నిక్ విద్యార్థులు కోదూరి సౌమ్య, పోలేపల్లి శిల్ప, గుండెబోయిన సరితకు వివరించారు.

కుల, ఆదాయ సర్టిఫికెట్ల కోసం తిప్పలు

కామారెడ్డి అర్బన్: బీసీల్లో వివిధ కులవృత్తిదారులకు ఇచ్చే రూ.లక్ష సాయం కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించడంతో కుల, ఆదాయ సర్టిఫికెట్ల కోసం ఎండను సైతం లెక్క చేయకుండా వివిధ గ్రామాలకు చెందిన వారు వారం రోజులుగా తహసీల్దార్ కార్యాలయాల చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నా ప్రయోజనం లేకుండా పోతోందని విశ్వబ్రహ్మణ సంఘం జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు తాటిరాజు ఆరోపించారు. అధికారులు వెంటనే స్పందించి సర్టిఫికెట్లు మంజూరు చేయాలని కోరారు.

52వ రోజుకు చేరిన నిరసన దీక్షలు

భిక్కనూరు: ఎంఎస్ఎన్ పరిశ్రమ నుంచి వచ్చే వ్యర్థాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ కాచాపూర్ వీడీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరసన దీక్షలు గురువారం నాటికి 52వ రోజుకు చేరాయి. మహిళా సంఘాల సభ్యులు, రెడ్డి సంఘం అధ్యక్షుడు గాల్‌రెడ్డి ఆందోళనకారులకు మద్దతు తెలిపారు.

మందిర నిర్మాణ స్థల పరిశీలన

ఎల్లారెడ్డి: మండలంలోని సబ్దల్‌పూర్‌లో డీఎస్పీ శ్రీనివాసులు ప్రార్థన మందిర నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. హనుమాన్ ఆలయం పక్కన మరో వర్గం ప్రార్థన మందిరాన్ని నిర్మిస్తుండటంపై స్థానికులు డీఎస్పీకి ఫిర్యాదు చేయడంతో ఆయన పరిశీలించారు. ఆలయం పక్కన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వొద్దని అధికారులకు సూచించారు.

ప్రారంభమైన ఉత్సవాలు



భిక్కనూరు: భిక్కనూరు సయ్యద్ అబ్దుల్ నబీషా ఖాద్రి దర్గా ఉర్సు ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గంధం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం ప్రజలకు అన్నదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.